


# కోరిక

రావినూతల సువర్ణాకన్నన్

జీవితాన్నిరెండుచేతుల్లోకి తీసుకోవడం కోసం అతన్ని తన రెండుచేతుల్లోకి తీసుకోవాలనిఅనుకుందామె...కానీ..

ఉదయం తొమ్మిదిన్నర దాటింది.

ట్విన్ సిటీస్ రోడ్లన్నీ కిటకిటలాడిపోతున్నాయి. జనంతో కిక్కిరిసి వున్న బస్సులు నిండు చూలాళ్ళలా సాగుతున్నాయి.

అలాంటి బస్సులో ఒంటికాలిమీద గంట ప్రయాణం చేసి ఎలాగో తన స్టాప్‌లో దిగింది తపతి.

ఇంటి దగ్గర నీట్‌గా తయారై వచ్చిన ఆమె ఓసారి తనని తాను చూసుకుంది బస్సు దిగాక.

కట్టుకున్న పాత వాయిల్ చీర నలిగిపోయి అసహ్యంగా తయారయింది. ఓ పక్కగా కుట్లూడిన జాకెట్ మరికాస్త పగిలింది. జుట్టంతా రేగిపోయింది. ఎప్పుడూ నాగుపాములా వేలాడే ఆమె బారెడు జడ అష్టవంకర్లు తిరిగి అందాన్ని కోల్పోయింది.

ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చిందామెకి. అయినా ఏడవడానిక్కూడా టైంలేదు.

ఓసారి వాచ్ చూసుకుంది.

సరిగ్గా పదిగంటలయింది.

ఆమె గుండె ఝుల్లుమంది.

వెంటనే తేరుకుని బట్టాలూ, జుట్టూ సవరించుకుని అక్కడిక్కాస్త దూరంలో వున్న తొమ్మిదంతస్తుల భవంతికేసి పరిగెత్తింది. అలాంటి పరిస్థితిలోనూ ఆమె చేతిలోని ఫైలుని మాత్రం ఆమె గుండెలకి హత్తుకుని బిడ్డలా కాపాడుకొచ్చింది.

ఎప్పుడూ సందడిగా వుండే ఆ భవంతి పరిసరాలు ఆరోజు మరింత సందడిగా వున్నాయి.

కారణం ఆ భవంతి ఆరో అంతస్తులో ఓ పర్సనల్ ఆఫీసర్ కోసం ఇంటర్వ్యూ జరగబోతోంది. అది ఆషామాషి కంపెనీ కాదు ఇంటర్‌నేషనల్‌గా పేరు ప్రఖ్యాతలున్న సంస్థ. వున్నది ఒక్క పోస్ట్. ఇంటర్వ్యూకి వచ్చింది డెబ్భయిమంది. తపతి వచ్చింది ఆ ఇంటర్వ్యూకే.

ఆమె కంగారుగా లిఫ్ట్‌కేసి నడిచింది.

అక్కడో తిరణాల్లా వుంది.

ఆ లిఫ్ట్‌లో వెళ్ళడం అంత తేలిక్కాదనుకున్న తపతి మెట్లుకేసి పరిగెత్తింది.

అతి ప్రయాసగా ఆరంతస్తులూ ఎక్కింది.

ఆరో అంతస్తు చేరే సరికి ఆమె కళ్ళు బైర్లు కమ్మాయి. ఒళ్ళంతా చెమటతో తడిసిపోయింది.

ఓ క్షణం గుమ్మానికానుకుని కళ్ళు మూసుకుంది. మళ్ళీ కర్తవ్యం గుర్తొచ్చి మెల్లగా తలుపు తీసుకుని లోపలికెళ్ళింది.

అది పెద్దహాలు.

సెంట్రల్ ఏ.సి.కావడాన, ఆ అంతస్తు మొత్తం

సదరు కంపెనీదే కావడాన నీట్‌గా, హాయిగా వుంది. ఇంటర్వ్యూకొచ్చిన వారంతా సోఫాల్లో పొందిగ్గా కూర్చున్నారు. అయితే వారంతా ఇంటర్వ్యూకొచ్చిన వారిలా లేరు. ఏదో ఫేషన్ పెరేడ్‌కొచ్చినంత దర్పంగా వున్నారు.

ఒక్క తపతి మాత్రం పొరపాటున ఆ హాల్లోకడుగుపెట్టినట్టుంది. అయితే ఆమె సహజ సౌందర్యం మాత్రం క్షణకాలంపాటు అందర్నీ మత్తులో పడేసిందనేది మాత్రం అతిశయోక్తి కాదు.

పట్టు తప్పుతున్నట్టున్న కాళ్ళతో మెల్లిగా నడుస్తూ వెళ్ళి ఖాళీగా వున్న ఓ సోఫాలో చతికిలబడింది తపతి.

అంతవరకు ఆమె అందాల్ని కళ్ళలోనే తాగేస్తున్న ఓ యువకుడు ఆమె సరాసరి వచ్చి తన పక్కనే కూర్చోవడంతో ఆనందంతో తబ్బిబ్బయిపోయి ఓసారి అలవోగ్గా జుట్టు సవరించుకుని మరింత హుందాగా కూర్చున్నాడు.

తపతికి మరోవైపు కూర్చుని చెదిరిన లిప్‌స్టిక్‌ని సరిచేసుకుంటున్న ఓ సుందరి తపతి అందాన్ని విస్మయంగానూ వేషధారణని, ఏహ్యంగానూ చూసి తన పనిలో పడిపోయింది.

ఇవేం గమనించని తపతి వాచ్ చూసుకుంది.

పదిన్నర.

అంతే! ఆమె గుండె ఆగినంత పనయింది.

ఇంటర్వ్యూ పదింటికే మొదలు.

"ఎక్స్‌క్యూజ్‌మీ...ఇంటర్వ్యూ మొదలయిందా!"

పక్కనున్న సుందరిని కంగారుగా అడిగింది.

"పదింటికే మొదలయింది" నిర్లక్ష్యంగా అందామె.

ఈసారి మరింత కంగారుపడిపోయింది తపతి.

"నా పేరు...అదే...తపతి..అని పిల్చారా?" అంది ఆత్రుతగా.

"లేదు. ఇంతవరకు ఆడవాళ్ళనెవ్వర్నీ పిలవలేదు" అందా సుందరి మేకప్ కిట్ సర్దేస్తూ.

"థాంక్ గాడ్" అనుకుంది తపతి.

అప్పటిగ్గానీ ఆమె గుండెదడ తగ్గలేదు.

తపతి అందానికి ప్రతీక. ప్రబంధ నాయికల్ని తెచ్చి ఆమె పక్కన నిల్చోబెడితే వాళ్ళే వెలవెలపోతారు.

ఆమె చదువుల సరస్వతి. ఎమ్.బి.ఏ. గోల్డ్‌మెడల్స్ కూడా సంపాదించుకుంది. ఆమె తెలివికి మహామహుల్లాంటివాళ్ళే విస్మయపడిన సందర్భాలనేకం. కానీ ఆమెకివేం ప్లస్ పాయింట్స్ కాలేదు. అర్ధాంతరంగా తండ్రి పోవడంతో అతని బాధ్యతల్ని తానే నెత్తినేసుకుని తను చదువుకుంటూ ఇద్దరు చెల్లెళ్ళకి చదువులు చెప్పించింది. తమ్ముణ్ణి అపురూపంగా చూసుకుంది.

తను కొవ్వొత్తిలా మండిపోతూ తన వారిని పైకి తెచ్చింది.

వున్న ఇల్లమ్మి చెల్లెళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళు చేసింది. తమ్ముణ్ణి కాలేజ్‌లో చేర్పించింది.

తేలిగ్గా వూపిరి తీసుకుంది. కానీ కాబూలీవాలా దగ్గర తీసుకున్న అప్పు, సంవత్సరంగా బాకీపడ్డ ఇంటి అద్దె, తమ్ముడికట్టాల్సిన ఫీజులూ లాంటివి ఆమెని కృంగదీస్తున్నాయి.

ఇంటర్వ్యూలకెళ్ళీ వెళ్ళీ విసుగెత్తిపోయిందే గానీ మంచి ఉద్యోగం ఏదీరాలేదు. దొరికింది చేసి, నైట్ కాలేజీల్లో పాఠాలు చెప్పి విసిగిపోయిందామె.

తెల్లారుతుందంటే భయం!

నిన్ననే ఇంటాయన, కాబూలీవాలా కూడా వార్నింగ్ ఇచ్చి వెళ్ళారు. వారం రోజుల్లో డబ్బు ఇవ్వకపోతే పర్యవసానం దారుణంగా వుంటుందని.

ఇపుడు అదృష్టవశాత్తూ ఈ ఇంటర్వ్యూ వచ్చింది. అయితే ఇది తనకి వస్తుందన్న నమ్మకం ఆమెకేం లేదు. కాకపోతే ఒకే ఒక చిన్న ఆశ.

ఆ సంస్థ అర్హతల్ని బట్టే ఉద్యోగాలిస్తుందని అక్కడ పనిచేసే వాళ్ళంతా ఎంతో సమర్ధులని.

ఆ చిన్న ఆశే ఆమెలో జీవంపోసింది. నిజంగానే ఆ సంస్థలో పనిచేసే వాళ్ళంతా వున్నత విద్య, అధిక మేధస్సు కలవారే.

ఆ సంస్థ ఎమ్.డి. విదేశాల్లో వున్నా ఇక్కడ పనులన్నీ చూసేది ఆయన సమీప బంధువు రాధాకృష్ణ. అతనికి యాభై ఏళ్ళుంటాయి. ముక్కుకు సూటిగా పోయే మనిషి, మితభాషి. అసలతని మూలంగానే ఆ సంస్థకి అంత మంచి పేరు వచ్చిందంటారంతా. ఏంచేసినా అతనిదే తుది నిర్ణయం. అలా అని అతను సినిమాలో హీరోల్లా గాంధీ, గౌతముడు, శ్రీరామచంద్రుడూ కాదు. అతనూ కొన్ని అప్లికేషన్స్‌కి విలువనిస్తాడు.

ప్రస్తుతం ఉద్యోగానికి అప్పుడే అతనికి లెక్కలేనన్ని రెకమండేషన్ లెటర్సు, ఫోన్లూ వచ్చాయి, వస్తున్నాయి. అతనూ ఆలోచిస్తున్నాడు.

"మీది వుత్తరాయణమా దక్షిణాయనమా?" తపతి బట్టలకేసి అదోలా చూస్తూ అంది పక్కనున్న సుందరి.

ఏదో ఆలోచిస్తున్న తపతి ఉలిక్కిపడింది. సుందరి అడిగిన ప్రశ్నకి అర్థం తెలిసినా ఆమె జవాబు చెప్పలేదు.

"తూర్పాయణం అయుంటుంది!" అంటూ కిసుక్కున నవ్వింది మరో సుందరి.

"తూర్పాయణమా!" అప్రయత్నంగా అంది తపతి.

"తూర్పాయణం అంటే తెలియదా మీకు. అంటే తూర్పుగా తిరిగి దణ్ణం పెట్టి వెళ్ళమని" అందరూ పకపకలాడారు.

తపతి మొహం వెలవెలపోయింది. ఇంటర్వ్యూ జరుగుతూనే వుంది.

రెండు గంటల తర్వాత తపతికి పిలుపొచ్చింది. ఆమె కంగారుగా లేచి ఇంటర్వ్యూ జరిగే గదిలో కెళ్ళింది.

అప్పుడు రాధాకృష్ణ ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు బహుశా ఆ వుద్యోగాన్ని గురించే అయుండచ్చు.

తపతి గుమ్మంలోనే నిల్చుండిపోయింది.

సృష్టి సౌందర్యానికి, స్త్రీల సౌందర్యానికి భేదాలు చెబుతారు కొందరు. స్త్రీల సౌందర్యంలో వాంఛవుంటుందిట. సృష్టి సౌందర్యంలో వాంఛ వుండదుట. కాలం గడిచిన కొద్దీ నాకు భేదం కనిపించడంలేదు. ఈ సౌందర్యమంతా ఒక్కటే. ప్రతి చోటా కన్ను కల్పించుకుంటున్న ఇంద్రజాలం. చాలా సుకుమారమైన, వాంఛనీయమైన ఇంద్రజాలం. ఇంద్రజాలమని తెలిసినా కూడా మాయ చెదిరిపోని, ఆనందం వీడని ఇంద్రజాలం. సౌందర్యమూ ఆనందమూ మాయ కావు. అందవికారమూ అసహ్యమూ మాయ.

● చలం

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

# అతను స్వర్గసుఖాలనుభవించుకోవాలని ఆమె కోసం ఎదురు చూస్తున్నాడు

ఫోన్‌లో మాట్లాడుతూనే ఓసారి తలెత్తి తపతికేసి చూశాడు రాధాకృష్ణ.

అంతే! అతనిమాట ఆగిపోయింది.

"హలో"అవతల్నించి పిల్చారు.

"ఓకే. మళ్ళీ మాట్లాడదాం" అంటూ రిసీవర్ పెట్టేసి తపతికేసి చూశాడు రాధాకృష్ణ.

ఆమె వినయంగా నమస్కరించింది.

"కూర్చోండి" అన్నాడతను.

ఆమె కూర్చుంది.

అతనామె అందించిన ఫయిల్ అందుకుని చూశాడు. అతని మొహంలో తృప్తిని చూసి మురిసిపోయింది తపతి.

ఫయిల్ పక్కన పెట్టి ఆమెకేసి చూశాడు. ఆ కళ్ళలో అంతులేని ఆరాధన, ఆకాంక్ష! కోరిక!

అదేం గమనించని తపతి తన కష్టాలన్నీ ఏకరవు పెట్టింది. ఆ వుద్యోగం తనకెంత అవసరమో చెప్పుకుంది.

తెలివిగలవాడైన రాధాకృష్ణ ఆమె మనస్తత్వాన్ని ఇట్టే కనిపెట్టేశాడు. అతనడిగే ప్రశ్నలకి జవాబులు చెప్పడానికి సిద్ధంగా వుందామె.

"ఇది చాలా మంచి ఉద్యోగం. నెలకి ఎనిమిది వేల జీతం. కారు, ఫోను, ఇల్లు, ఇంకా కొన్ని ఇతర ఎలవెన్సెస్. మూణ్ణెల్ల జీతం ఎడ్వాన్స్...తెలుసుగా?" టేబిల్‌మీద పేపర్ వెయిట్ ఎగరేసి పట్టుకుంటూ అన్నాడు రాధాకృష్ణ.

"తెల్సుసర్..అంతేకాదు..దీనికోసం ఎంతోమంది మిమ్మల్ని వత్తిడి చేస్తున్నారనీ తెలుసు.." దీనంగా అంది తపతి.

రాధాకృష్ణ మాటలు ఆమెక్కాస్త ఆశని కలిగించాయి.

"ఓకే..మనం ఓ నిర్ణయానికొద్దాం. నచ్చితే ఈ వుద్యోగం మీది. లేకపోతే ఇవాళ జరిగిందాన్ని గురించి ఇద్దరం మర్చిపోదాం.." అతని గొంతులో ఏదో కంపనం.

"చెప్పండి సర్! డిపాజిట్ కట్టాలా!" భయంగా అందామె.

"ఉ హూ!"

"అయితే చెప్పండి ఏమైనా చేస్తాను" ఉత్సాహంగా అందామె.

"మీరు నాతో ఓ రాత్రి గడపాలి!"

"వ్వాట్?" గభాల్ని లేచింది తపతి.

"కూర్చోండి. ఇందులో బలవంతం ఏంలేదు. ఇప్పటికిప్పుడు చెప్పనక్కర్లేదు. ఆలోచించుకోండి. నాకు మీరు చాలా బాగా నచ్చారు. అయ్‌వాంట్ యు. ఆలా అని మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. ఒకే ఒక్క రాత్రి నాతో మీరు గడపాలి. తర్వాత మీ జోలికి రాను. మీరు దాన్ని మర్చిపోయి, మీకు నచ్చిన తన్ని చూసి పెళ్ళి చేసుకోండి" అతని గొంతులో నిజాయితీ!

"సర్!"

"ఎస్! మీకు ఉద్యోగం కావాలి. నాకు మీరు కావాలి. ఏ సంగతీ రేపు మధ్యాహ్నం పదింటిలోపు నాకు ఫోన్‌చేసి చెప్పండి" అంటూ విజిటింగ్ కార్డ్ తీసి ఆమెకందించాడతను.

ఆమె నీరసంగా బైటికి నడిచింది. వెళ్తున్న ఆమెకేసి రెప్పవాల్చకుండా చూస్తూ తనని తాను మర్చిపోయాడు రాధాకృష్ణ.

వుసూరుమంటూ ఇల్లు చేరిన కూతుర్ని చూసి రిజల్ట్స్ అర్థం చేసుకుంది తపతి తల్లి రుక్మిణి.

"పోన్లేమ్మా! ఇది కాకపోతే మరోటి" అంది ఓదార్పుగా. తమ్ముడు రాజు మాత్రం—

"అక్కా! ఆ కాబూలీవాలా వచ్చి నానా మాటలు అనెళ్ళాడు. ఇంటాయన, పాలవాడూ కూడా తిట్టారు. నేను చదువు మానేసి ఎక్కడైనా కూలి పని చేస్తానక్కా!" బావురుమన్నాడు.

తపతి మౌనంగా తన గదిలోకెళ్ళిపోయింది. ఆ రాత్రి ఆమె అన్నం తిన్లేదు. తెల్లవార్లూ ఆలోచించింది. రాధాకృష్ణ మాటలు ఆమె చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

"అవును..అదే మంచిది. ప్రస్తుతానికి తన సమస్య తీరిపోతుంది. తమ జీవన విధానమే మారిపోతుంది. పెళ్ళి జీవితానికి అవసరమే గానీ జీవితమే పెళ్ళికాదు. అందుకే తను జీవితాంతం పెళ్ళి చేసుకోదు...మరో అమాయకుణ్ణి మోసం చెయ్యలేదు!"

అనుకుంది.

అప్పుడామెక్కాస్త మనశ్శాంతిగా అనిపించింది. మర్నాడు లేస్తూనే ఆ రాత్రి తన ఫ్రెండ్ పెళ్ళుందనీ, ఈ రాత్రక్కడే వుండి పొద్దున్నే వస్తానని తల్లికి చెప్పింది. రాధాకృష్ణకి ఫోన్ చేసి తన నిర్ణయాన్ని చెప్పింది.

రాత్రి ఎనిమిదింటికల్లా ఓచోట వెయిట్ చెయ్యమనీ తనొచ్చి పికప్ చేసుకుంటాననీ చెప్పాడతను గాల్లో తేలిపోతూ.

వున్న వాటిలో మంచివి అనుకున్న బట్టలు కట్టుకుని వీధిలోకొచ్చింది తపతి.

"వానరాకడ ప్రాణి పోకడ ఎవరు చెప్తారు?" అన్నట్టు హఠాత్తుగా ఆకాశం నిండా మేఘాలావరించి కుంభవృష్టి మొదలయింది.


ఆమె ఓలాండ్రీ షాపులో తలదాచుకుంది. ఆ లాండ్రీ షాపు ఓనర్ యాదగిరి ఆమెకి తెలుసు.

"ఏంటమ్మా! గిట్టకొచ్చినవ్!" సగం తడిసిన ఆమె బట్టలకేసి ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడతను.

అతనికి ఆమె అంటే చాలా అభిమానం.

"ఇలా వెళ్ళడం ఎలా!" అని ఆలోచిస్తున్న తపతికి మెరుపులాంటి ఓ ఆలోచన వచ్చింది.

"యాద్గిరీ! నీ షాపులోని ఓ చీర జాకెట్ ఇవ్వవూ






ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక


# ఒక చిన్న సంఘటనే ఒక గొప్ప ఆదర్శంగా నిలుస్తుందా!

రేపు పొద్దున్నే తెచ్చిస్తాను!" అంది వేడికోలుగా.
"దానికేం బిడ్డా! నీక్కావల్సిన చీర దీస్కో!" అన్నాడతను హేంగర్స్‌కున్న ఖరీదైన చీరల్ని చూపిస్తూ.
ఆమె ఓ చీర, జాకెట్ తీసుకుంది.
వాటిని, వాటికి తగ్గ పెటీకోట్‌ని పెక్‌చేసి ఆమె కందించాడు యాదగిరి.
"థాంక్స్..పొద్దున్నే ఇచ్చేస్తాను" అంటూ బైటికి నడిచింది తపతి వాన రవ్వంత తగ్గడంతో.
ఆమె కొంత దూరం నడవగానే రాధాకృష్ణ కారు వచ్చి ఆమె పక్కనే ఆగింది. మరుక్షణం ఆమెనెక్కించుకుని వేగంగా పరిగెత్తి ఓ స్టార్ హోటల్ ఆవరణలో కెళ్ళి ఆగింది.
ఆ హోటల్లోని ఓ రూమ్‌లోకెళ్ళారిద్దరూ. అంతవరకూ వున్న ధైర్యం పోయి వణుకు మొదలయింది తపతికి. అలాంటి ఖరీదైన రూమ్‌ని సినిమాల్లో తప్ప ఆమె ఎప్పుడూ చూడనేలేదు.
బైట వాన పెరిగింది.
లోపల మాత్రం వెచ్చగా వుంది. ఓసారి ఆమెకేసి పరిశీలనగా చూశాడు రాధాకృష్ణ. సగం తడిసిన బట్టల్లో మరింత అందంగా కనిపించిందతనికి. లోకాన్ని జయించినంత ఆనందపడిపోయాడు. ఆ సమయంలోనూ ఆమె ఏం తిన్లేదనీ, కంగారు పడుతుందనీ గ్రహించాడితను.

టిఫిన్, కాఫీ తెప్పించాడు. కబుర్లు చెప్తూ కనిపించాడు.
"భయం లేదు. ఈ విషయం మనిద్దరి మధ్యే వుంటుంది" మరోసారి హామీ ఇచ్చాడు.
ఆమెక్కాస్త ధైర్యం వచ్చింది.
"చలిగాలేదు!" మృదువుగా అడిగాడు.
ఆమె మాట్లాడలేదు.
"ఇంకో బట్టలున్నాయా?"
"ఊ.
"అయితే స్నానం చేసిరా...అదిగో బాత్‌రూమ్..ఆ ...క్షణం వుండు..అంటూ ఫ్రిజ్‌తీసి ఖరీదైన విస్కీ సరంజామా వగైరాలన్నీ టేబిల్‌బీద సర్దాడు.
ఆమె హడిలిపోయింది. అది గమనించిన అతను నవ్వి–
"కంగారుపడకు. నిన్ను తాగమన్ను!. నువ్వు స్నానం చేసొచ్చేలోగా నేను తాగుతాను. నువ్వీ మజా తాగు" అంటూ తన గ్లాసులో లిక్కర్, ఆమె గ్లాసులో మజా వంచి చీర్స్ చెప్పి, ఆమె తాగాక–
"ఇంక వెళ్ళు" అన్నాడు.
"బతుకు జీవుడా" అన్నట్టు ఆమె బాత్‌రూమ్‌లోకి పరిగెత్తింది.
అతను పెగ్గుమీద పెగ్గు వేస్తూ బ్రీఫ్‌కేస్‌లోంచి ఓ పూల పొట్లాం తీసి దాంట్లో వున్న మల్లెలన్నీ విశాలమైన బెడ్‌మీద చల్లాడు.
ఆమెతో పంచుకోబోయే సుఖం తల్చుకుంటే, విస్కీ కన్నా మత్తుగా అనిపిస్తోందతినికి.
తపతి స్నానం ముగించి డ్రస్ చేసుకుంది. తడిసిన తల తుడుచుకుని దువ్వుకుని అలా వదిలెయ్యడంతో మోకాలు దాటి మరింత అందాన్ని పెంచింది.
ఓసారి అద్దంలో చూసుకుని పేలవంగా నవ్వుకుంది. ఒణుకుతున్న కాళ్ళతో బాత్‌రూమ్‌లోంచి బైటికొచ్చింది.
ఆమె రాక కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న రాధాకృష్ణ తలుపుతీసిన చప్పుడు కావడంతో–
"తపతీ!" అన్నాడు ముద్దుగా వెనక్కి తిరక్కుండానే. అప్పటికే అతను బాగా తాగేశాడు.
అతనిలోని మగాడు ఇంక ఆగనంటున్నాడు. ఆమెని పొదివి పట్టుకుని పడకమీదికి చేర్చి స్వర్గ సుఖాలు అనుభవించాలని తహతహలాడిపోతున్నాడు.
ఆమెలో ఒణుకు పెరిగింది. అతనికేసి చూడలేనట్టు వెనక్కి తిరిగి నిల్చుంది.
అతను లేచి పడబోయి నిలదొక్కుకున్నాడు. పులి వాత పడబోయే లేడికూనలా ఒణికిపోతూ నిల్చుందామె.
తపతి అందాన్ని తనివితీరా చూడాలని అతి ప్రయాసగా తలెత్తి చూశాడతను.
అంతే!
అతని కళ్ళు గిర్రున తిరిగాయి. కాళ్ళలోని శక్తినంతా ఎవరో లాగేసినట్టు నిల్చున్నపాటునే కూలబడిపోయి ఆమెకేసి చూస్తూండిపోయాడు.
తన దగ్గరికొచ్చి తనని తాచులా చుట్టేస్తాడని ఎదురు చూస్తున్న తపతి ఎంతకీ అతను రాకపోవడంతో చివ్వున తలతిప్పి చూసింది.
అంతే! ఆమెకూడా బిత్తరపోయింది.
అతని కళ్ళలో కాంక్షకి బదులు మరో బెరుకు కనిపిస్తోంది.
అప్రయత్నంగా అతని దగ్గరికెళ్ళి అతన్ని తట్టి–

"సర్" అంది కంగారుగా
ఒంగినపుడు వదిలేసిన జుట్టు అతని వడిలో పడిపోయింది కుప్పలా.
అతని మొహం మరింత పాలిపోయింది. నిషా అంతా మంత్రించినట్టు మాయమయింది.
"ఈ చీర..."అతి బలవంతంగా అన్నాడు. ఆమె కంగారుగా పడిపోయింది. భయం భయంగా విషయం చెప్పింది.
అతను నీరసంగా వెనక్కి వాలిపోయాడు. ఆమె మరింత కంగారుపడిపోయింది.
కొన్ని క్షణాల. తర్వాత లేచి–
"నీ చీర కట్టేసుకో" అన్నాడతను.
ఆమె అయోమయంగా వెళ్ళి చీర మార్చుకొచ్చింది.



# 'గాడ్‌బ్లెస్' యూ అనేసి అతను ఎందుకు వెళ్ళిపోయాడు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

అతను ఫోన్ చేసి మేనేజర్ని పిల్చి ఎవర్నో పంపమన్నాడు. మరుక్షణం ఓ వ్యక్తి కాలింగ్‌బెల్ కొట్టాడు.
అంతా అయోమయంగా చూస్తోంది తపతి.
"నేను మనిషినిచ్చి పంపుతాను. మీ ఇంటికెళ్ళిపో"
అన్నాడతను భావరహితంగా
తపతి మొహం వెలవెలపోయింది.
"సర్...నా వుద్యోగం..ఆమెకి దుఃఖవచ్చేస్తోంది.
అతను లేచి బ్రీఫ్‌కేస్‌లోంచి అపాయింట్‌మెంట్ ఆర్డర్, మూణ్ణెల్ల ఎడ్వాన్స్ తీసి ఆమెకందిస్తూ–
"బెస్టాఫ్‌లక్" అన్నాడు. ఎదురు చూడని ఆ అదృష్టానికి వుక్కిరిబిక్కిరైపోయింది తపతి. గభాల్ని అతని కాళ్ళుపట్టుకుని–
"మీరు..మీరు దేవుడు సర్. నేను బతికున్నన్నాళ్ళు మీ మేలు మర్చిపోను. నా పెళ్ళయి బిడ్డలంటూ పుడితే మీ పేరే పెట్టుకుంటాను" అంది ఒకలాంటి వుద్వేగంగా.
అతను ఆమెను లేవదీశాడు.

నిడుపాటి ఆమె జుట్టుని ఆప్యాయంగా నిమిరాడు.
తర్వాత వెళ్ళిరా...అన్నాడు.
ఆమె మరోసారి నమస్కరించి అతను అప్పగించిన హోటల్ మనిషితో ఇంటికెళ్ళిపోయింది.

> "ఒక టీ కొట్టు గురూ"
> "స్ట్రాంగ్‌గానా, లైట్‌గానా, ఒన్ బై త్రీగానా" ముగ్గుర్నీ చూస్తూ అడిగాడు టీ కొట్టువాడు.
> "అప్తుగా బ్రదర్" చెప్పారు వాళ్ళు
>
> – గుగ్గిలం శ్రీహరి

అతను మాత్రం మంచంమీద వాలి కళ్ళు మూసుకున్నాడు. అతని కళ్ళు నిండు తటాకాలయ్యాయి.
"మీరు దేవుడు సర్" అన్న తపతి మాటలు అతని చెవుల్లో ప్రతిధ్వనించాయి.

"లేదమ్మా! నేను దేవుణ్ణి కాదు. సామాన్య పురుషుణ్ణి. కూతురి వయసులో వున్న నిన్ననుభవించాలనే వచ్చాను. కానీ...నువ్వు కట్టిన చీర జాకెట్ నాకూతురి పెళ్ళికి ముచ్చటపడి కొనిచ్చాను. ఆ చీరన్నా ఆ చీర కట్టుకున్న నా బిడ్డ అన్నా నాకు ప్రాణం. తన నిడుపాటి జుట్టు వదిలేసి వీపంతా కప్పేస్తే వాటితో అల్లరిగా ఆడుతుంటే విసుక్కునే నా కూతురంటే నాకెంతో ఇష్టం. నా ప్రాణంలో ప్రాణమైన నా బిడ్డ యాక్సిడెంట్‌లో పోతే పదేళ్ళుగా ఈ చీరలోనే నా బిడ్డని చూసుకుంటున్నాను. ఆ మధ్య నా చిట్టితల్లి బర్త్‌డే రోజున దాన్నితీసి గుండెలమీద పెట్టుకుంటే కాఫీ పడింది. ప్రాణం పోయినంత పనయింది నాకు. వెంటనే డ్రైక్లీనింగ్‌కిచ్చాను...ఇవ్వడు..నువ్వు కట్టిన చీర అదేనమ్మా!...అదే....గాడ్ బ్లెస్‌యూ.." అనుకున్నాడు. కానీ ఆ గుండెల్లోని ఆ మాటలు ఎవరికీ చెప్పడతను. చెప్పలేదు కూడా.

కేశవర్ధిని...
పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె.
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్ది చుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగలాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.
ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్ట్స్ మద్రాసు-600 087